క్లుప్తంగా

హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు స్వాగతం


స్వాగతం పలుకుతున్న నాయకులు

బూర్గంపాడు: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి విచ్చేసిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు మోరంపల్లిబంజరలో బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్‌నాయక్, మండలాధ్యక్షులు బీరకా సాయిశ్రీను, యెన్నం వెంకటేశ్వర్లు, గడ్డం సతీష్‌గౌడ్, సంగీతరావు, భూక్యా వెంకటేశ్వరరావు, దాసరి చినబాబు, బాసిబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన పూజలు..

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో రామాలయ నిర్మాణానికి గ్రామస్తులు శ్రీరామనవమి సందర్భంగా తొలి అడుగు వేశారు. మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్, పాలకవర్గం, గ్రామంలో గురువారం రామాలయం నిర్మాణానికి భూమి పూజ చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు..


శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

బూర్గంపాడు: మండల పరిధిలోని టేకులచెరువు గ్రామపంచాయతీలో నాలుగు సీసీ రోడ్లకు గురువారం జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సర్పంచ్ భూక్యా సుజాత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక చొరవతీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోళ్ల శ్రీశైలం, పాండవుల దర్గయ్య, సౌజన్య, శ్రీలత, వసంత, రాఘవమ్మ, భూక్యా శ్రీను, కోడి పెదలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు


బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం..

అశ్వారావుపేటరూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలకు వెళ్లే భక్తులకు తాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాడేపల్లి రవి సొంత ఖర్చులతో ఉచితంగా కూలింగ్ వాటర్‌ను అందించారు. నాయకులు సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, సోమని రమేష్, మంగరాజు, చిలక రాజు, సాయి, కాంతారావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

అశ్వాపురం: అశ్వాపురం మండలంలో ఉపాధి హామీలో టెక్నికల్ అసిస్టెంట్ కొండా దామోదర్ మృతిచెందగా దహన సంస్కారాల నిమిత్తం డీఆర్‌డీఏ కార్యాలయం నుంచి రూ.20 వేల ఆర్థికసాయాన్ని ఉద్యోగులు గురువారం అందజేశారు. దామోదర్ స్వగ్రామం ఖమ్మం జిల్లా మధిర మండలం మడుపల్లి గ్రామంలో అతని మృతదేహానికి నివాళులర్పించి సాయం అందజేశారు. జొన్నలగడ్డ రాము, కొడిమెల్ల వెంకటేష్, పిల్లి నాగరాజు, అనిల్‌కుమార్, రామారావు, శ్రీరామ్ ఉన్నారు.

విద్యార్థిని అదృశ్యం

ములకలపల్లి : ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మండలపరిధిలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని బూర్గంపాడులో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కాగా బుధవారం పరీక్ష నిమిత్తం కళాశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి ఇంటికి రాలేదు. బంధువులను విచారించినా జాడ తెలియలేదు. దీంతో విద్యార్థిని తల్లి గురువారం ఫిర్యాదు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జయ జానకీ నాయక..

కమనీయం.. సీతారామ కల్యాణం

- ఘనంగా శ్రీ రామనవమి

శ్రీరామనవమి వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వాడవాడల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్తజనం సమూహం నడుమ సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి రామయణం గొప్పతనాన్ని తెలిపారు. అన్నదానాలు, పలు సేవాకార్యక్రమాలు చేశారు. సాయంత్రం గ్రామ పుర వీధుల్లో స్వామివార్లను ఊరేగించారు.

– సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంలో సీతారాముల స్వామివార్లను ఊరేగింపుగా తీసుకొస్తున్న అర్చకులు, భక్తులు

పర్ణశాలలో వైభవంగా..

దుమ్ముగూడెం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పర్ణశాల పుణ్యక్షేత్రంలో శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి ప్రధాన ఆలయం నుండి కల్యాణ మండపం వద్దకు భజాభజంత్రీలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, ప్రతాపురం భార్గవాచార్యులు, వెంకట్ ఆచార్యులు, రవికుమార్ శర్మ, రఘుపుంగవాచార్యులు, నందకిషోర్ ఆచార్యులు కల్యాణ తంతును శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కల్యాణమూర్తులను ప్రధాన ఆలయం వరకు భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టారు. సీఐ దోమల రమేష్ పర్యవేక్షణలో ఎస్సైలు రవికుమార్, కేశవ్‌రావులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ముత్యాలరావు, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి,సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఈఓ భవాని రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


స్వామి వారికి తలంబ్రాలను పోస్తున్న అర్చకుడు


కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు


హాజరైన భక్తజనం


ములకలపల్లి: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు


మణుగూరు రూరల్: స్వామివారి కల్యాణం


మంగళసూత్రాన్ని చూపెడుతున్న అర్చకుడు


బూర్గంపాడు: నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో..


చండ్రుగొండలో..


మణుగూరుటౌన్: సాంబాయిగూడెంలో..


భక్తులకు అన్నదానం..


గుండాలలో..


అశ్వారావుపేటరూరల్: తిరుమలకుంటలో..


ఆంజనేయస్వామి ఆలయంలో..


మణుగూరులో జరిగిన కల్యాణానికి హాజరైన భక్తులు


స్వామివార్ల ఊరేగింపు..


దమ్మపేట : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా


ఆళ్లపల్లిలో..


అన్నపురెడ్డిపల్లిలో..


చర్లలో..


కల్యాణం అనంతరం ఊరేగింపులో భక్తులు

దుస్థితి చూసి తట్టుకోలేక..

- బస్టాండ్‌ను ఊడ్చి శుభ్రం చేసిన మాజీ సర్పంచ్

అశ్వాపురం: మండలంలోని మల్లెలమడుగులో కొన్ని నెలల క్రితం మాజీ సర్పంచ్ స్వర్గం బాలనర్సయ్య ప్రయాణికుల సౌకర్యార్థం రూ.2 లక్షల వ్యయంతో ఆయన భార్య పిచ్చమ్మ జ్ఞాపకార్థం బస్టాండ్ నిర్మించారు. అయితే, నిర్వహణ లోపంతో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. దీంతో ఆరోగ్యం సహకరించకపోయినా బాలనరసయ్య గురువారం బస్టాండ్‌ను శుభ్రం చేశారు.


బస్టాండ్‌ను ఊడుస్తున్న బాలనరసయ్య

ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

అశ్వారావుపేటరూరల్: ట్రాక్టర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నారంవారిగూడెం వద్దగల క్రషర్ వద్ద నుంచి కంకర చిప్స్ లోడుతో వస్తూ ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా యాటపాక మండలం తోటపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ క్రషర్ నుంచి చిప్స్ లోడు చేయించుకొని వస్తుండగా నారంవారిగూడెం కాలనీ వద్ద ఫిట్స్ రావడంతో అదుపుతప్పి కింద పడిపోయాడు. దాంతో బాలరాజు తల, కాళ్ల భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వాస్పత్రికు అదే ట్రాక్టర్‌లో తరలించారు.

భక్తులకు స్వచ్ఛంద సంస్థల సేవలు

భద్రాచలంటౌన్: భద్రాద్రిలో శ్రీసీతారామచంద్ర స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు గురువారం పలు కుల, స్వచ్ఛంద సంస్థలతో పాటు విద్యాసంస్థల వారు తమదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాపు, క్షత్రీయ, కమ్మ, రెడ్డి కుల సంఘాలు, వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్ వారు మజ్జిగా, పానకం, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో వ్యాపారులు, వివిధ కార్మిక సంఘాలు, అబ్దుల్ కలామ్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగా, తాగునీరు, బెల్లం పానకం అందజేశారు.

బూర్గంపాడు: భద్రాద్రి రామయ్య కల్యాణానికి వచ్చిన భక్తజనానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాల నాయకులు తగుసేవలను అందించారు. సారపాకలో జలగం బ్రదర్స్ ఆధ్వర్యంలో సారపాకలో ఏర్పాటు చేసిన శ్రీరామ ప్రసాదసేవ (అన్నదాన కార్యక్రమాన్ని) ఎంపీ మాలోత్ కవిత ప్రారంభించారు. మున్నూరు కాపుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రారంభించారు. ఐటీసీ అనుబంధ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. భద్రాద్రి రామయ్య కల్యాణానికి వచ్చిన భక్తులు ఎక్కడ కూడా తాగునీటికి ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయతీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు సేవా కార్యక్రమాలను కొనసాగించాయి.


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కవిత


సారపాకలోలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో..

నిర్వీర్యం చేస్తుండగా పేలిన ప్రెజర్‌బాంబు

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్‌బాంబును గుర్తించి నిర్వీర్యం చేస్తున్న క్రమంలో అది పేలింది. గురువారం చోటుచేసుకున్న ఈ ఘటనలో ఒక జవాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. బీజాపూర్ జిని నెల్సల్నార్ సమీపంలో ఈ ఘటన జరగగా, గాయపడిన జవాన్‌ను చికిత్స నిమిత్తం జగదల్‌పూర్ తరలించారు.

కాంక్రీట్ మిక్చర్‌కు నిప్పంటించిన మావోలు

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో బుధవారం అర్ధరాత్రి మావోయిస్టులు కాంక్రీట్ మిక్చర్ యంత్రానికి నిప్పంటించారు. నారాయణపూర్ జిల్లాలోని కురుస్నార్ పోలీస్ స్టేషన్ పరిధి గుమియాబెడా సమీపాన కొడేలి నుంచి జురువాహి, అంకబెడా వరకు రహదారి, వంతెన నిర్మాణ పనులు పోలీసు పహారాలో జరుగుతున్నాయి. ఈక్రమంలో వాహనాలను సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమంలో కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని మాత్రం అక్కడే ఉంచారు. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు దగ్ధం చేశారు.

ఆటాడుకునేదెలా?

- 30 కుంటల్లోనే క్రీడా మైదానం
- ప్రాంగణంపైనే ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు..


ఆసుపాక వద్ద ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం

అశ్వారావుపేటరూరల్: గ్రామస్థాయి నుంచే మంచి క్రీడాకారులను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి క్రీడా మైదానాన్ని మంజూరు చేసింది. ఈ క్రమంలో వీటికి ఇష్టారాజ్యంగా స్థలాలను కేటాయిస్తున్నారు. అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న డబుల్ ఇళ్లకు ఆనుకుని రెవెన్యూ శాఖ క్రీడా మైదానానికి 30 కుంటల స్థలాన్ని కేటాయించింది. కానీ ఈ స్థలం క్రీడా మైదానానికి సరిపడా లేదు. అంతేకాదు క్రీడా మైదానం ప్రాంగణంపైనే ప్రమాదకరం ఉన్న హెవీ విద్యుత్ లైన్లు ఉన్నాయి. ఈ విద్యుత్ లైన్ల నుంచి అప్పుడప్పుడు మంటలు రాలిపోవడమే కాకుండా, శబ్ధాలు వస్తుంటాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే క్రీడా మైదానానికి ఇప్పటి దాకా ఆర్చీ, ప్రధాన గేటు ఏర్పాటు చేయలేదు. చిన్నపాటి ఫ్లెక్సీ పెట్టి చేతులు దులుపుకున్నారు. మైదానాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయించకపోవడంతో ఆటలు ఆడేందుకు వీలుగా లేదని యువత వాపోతుంది. ఈ క్రీడా ప్రాంగణం చూసిన వారంతా ఇక్కడ ఆటలు ఆడేదెలా..అంటూ ప్రశ్నిస్తున్నారు. దీనిపై కార్యదర్శి మోతీలాల్‌ను 'సాక్షి' వివరణ కోరగా, రెవెన్యూ శాఖ కేటాయించిందని, మాకేం తెలియదన్నారు. ఆర్చీ, గేటు, రంగులు వేసేందుకు నిధులు లేవన్నారు.

బీటీపీఎస్ ఏఈ ఇంట్లో చోరీ

పినపాక: మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో నివాసముంటున్న బీటీపీఎస్ ఏఈగా విధులు ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏఈ నామాల సీతంపేటలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. పనుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 23న హైదరాబాద్ వెళ్లారు. తిరిగి గురువారం వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా తన బీరువాలోని 17 గ్రాముల బంగారపు గొలుసు, 3 గ్రాముల ఉంగరం కనిపించలేదు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్ మీరా ఖాన్ తెలిపారు.

తీరనున్న ఆదివాసీల 'చింత'లు

- ముమ్మరంగా చింతవాగు వంతెన పనులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ఆదివాసీలు

చర్ల: సరిహద్దున ఉన్న ఆదివాసీలకు చింతలు తీరనున్నాయి. చిన్నపాటి వర్షానికే రాకపోకలకు అంతరాయం కలిగించే చింతవాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యి ముమ్మరంగా కొనసాగుతుండడంతో ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు సమీపంలో ఉన్న చింతవాగుకు చిన్నపాటి వర్షానికే భారీగా వరదనీరు చేరుతుండడంతో అవతలి వైపున ఉన్న బీజాపూర్ జిల్లాలోని సుమారు వందకు పైగా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతుంటాయి. ఆయా గ్రామాలకు చెందిన ఆదివాసీలు ఏ అత్యవసరమైనా చర్ల వైపునకే వస్తుంటారు. ఈ క్రమంలో వారికి అడ్డంకిగా చింతవాగు ఉండడంతో వారు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ఇటీవల మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల అభివృద్ధి నిధులతో పామేడు నుంచి దర్మారం, ఆవుపల్లి వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పామేడు సమీపంలో ఉన్న చింతవాగుపై హైలెవల్ వంతెన నిర్మాణ పనులు ముందుగా ప్రారంభించారు. వంతెన నిర్మాణం పూర్తయితే అవతలి వైపున ఉన్న సుమారు వంద గ్రామాలకు చెందిన ఆదివాసీలకు చింతవాగు కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణ పనులు సాగుతుండగా, వచ్చే జూన్, జూలై నాటికి స్లాబు పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.


చింతవాగుపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు